అవిడకి ఏమాత్రం ఋర్రవున్నా ఆ ని పద్ధతి, సానుభూతి సాహిత్యం అ మై పోతుందికదా అని సంతోషించేసేను.

"అది కాదండి. వన్నిక్కడ కమ క్రావుగారి పోస్టులో జాయినవమని హై దా బాద్‌నించి ఆర్డర్పొచ్చేయండి. ఈ ఉద ం మా మరిదిగారు పట్టుకొచ్చిచ్చేరం ." ఆ అమ్మాయి, పద్మావతి.

చేతిలో వున్నవానిటీ బాగ్ వెతికి, క కవరు, విడికాగితం ఒకటి తీసి నా కి ఇచ్చింది.

"ఇదండి, ఎపాయింట్‌మెంట్ ఆర్ ం. ఈ కవర్లోనండి. ఇట్లాంటిదే ఇంకో పీ ఉందటండి, అది మన అఫీసు ్లో పెట్టించమన్నారండి." అంది. విడికా ం కవరు వేర్వేరుగా అందిస్తూ.

"ఐపీ-" అవి ఒక్కచూపులో ే వే కాను.

ఆర్డరు- రైటే. రీజనల్ ఆఫీసున వి వచ్చినట్టు రబ్బరుస్టాంపు, జోనల్ ఆ సు పాతికవట్నానికి చిరునామా.

"పోనిలెండి. పెద్ద ఆపదకి చిన్న ర దింపు." అన్నాను. "కంగ్రాచులేష ."

అని తాపీగా నవ్వుతూ చెప్పవలసిన మాట కాదు; రెండు విధాలుగా కూడాను. "ఎంత మంది అడ్డుపడినా దేవుడు మేలు ం హ్యాల నుకున్నప్పుడు ఆగదు, మా స్టాఫ్ ంబర్ల ఎంతమందిమి ఎన్నిరకాలుగా అను మో మీకేదైనా సహాయం చేస్తే బాగుం ని. మా జోనల్ ఆఫీసర్‌గారికి పని ిడి వల్లనో మరే కారణం చేతనో మీ య పర్ధానికి చూపించడానికి తీరుబాటు దు. మీరు మంచి యుక్తిగా పై ని వప్పించి మీ సంసారం ఛిన్నం పో కుండా ఓ ఆధారం సంపాదించు డు.

ఆ అమ్మాయి తల అడ్డంగా ఆ ంది "అబ్బే అదేం మాటండి. చక్రారా గారు తల్చుకోకపోతే ఇదేదీ అయ్యేదే కా ండి. వారే స్వయంగా మా ఇంటికొచ్చి నా గ్గర దరఖాస్తు తీసుకుని దానిమీద గట్టిగా రిక మండుచేసి హైద్రాబాదువెళ్ళి అర్డ ంచు కొచ్చేరండి. అసలు కమలాకర్రా గారు ఉన్నప్పుడే నేనొక అప్లికేషను పెట్ ండి; ఈ ఆపీసులో ఏదైనా ఉద్యోగం ఇ ంచ మని. అబ్బో: రెండేళ్ళ నాటి మ ండి. దాని మీద కూడా చక్రారావు గారు గట్టిగా రికమెండు చేసేరండి. హైద్రాబాద్ వాళ్ళు ప్రస్తుతం ఖాళీల్లేవని తిప్పేస్తారేమోనని; ఈ ఆఫీస్‌లో పనెక్కువైంది: మరో మనిషి కావాలని కూడా రాసేరండి. ఆ రోజు ఈ కాగితం రాయాలని వారికి గట్టిగా తోచిన ఆఫీసుకి సెలవైపోయిందని; మర్నాటే తనకి క్యాంపని; ఆయనే స్వయంగా డ్రైవ్ చేసి తీసుకెళ్ళారండి. వస్తే చూస్తాం వెళ్ళ మంటే అక్కడ ఎవరితో గట్టిగా చెప్పి వచ్చారటండి. ఈ ఆర్డర్ నాకొచ్చినట్టు వారికింకా తెలీదండి."

ఆమె ఈ మాటలు చెప్తుండగానే అఫీసు లోకి ఒకరొకరూ వస్తున్నారు. సూర్యారావు కంటికి అవగానే చెయ్యి ఊపి, పిలిచి, "ఎస్టాబ్లిష్‌మెంటు ఫైలు పట్రా" అన్నాను. ఎవరికీ తెలియకుండా చక్రారావు ఈ కేసు ఎలా డీల్ చేసాడో చూదామని.

"ఆ ఫైలు పది రోజుల్నించి కనబడ్డం లేదు గురూ. ఒక వేళ జె.ఓ. గారి కే నెట్లో ఉందేమో. చూడాలివాళ." అన్నాడు అన్నాడు సూర్యారావు.

"చూడు చూడు!" అన్నాను.

With Best Compliments From :

Tel : "SNAP"

Phone : 74455

Sree National Art Pictures (Sec'bad)

8154, A & B. RASHTRAPATHI ROAD, SECUNDERABAD-500 003.

Post Box No. 1593